# NORTH SOUTH FOUNDATION (NSF)

## Press Note – Project Vaaradhi

## పత్రికా ప్రకటన - ప్రాజెక్ట్ వారధి

**Programme:** నార్త్ సౌత్ ఫౌండేషన్ ఇండియా (NSF India) నిర్వహిస్తున్న ప్రాజెక్ట్ వారధి లో భాగంగా 120 మంది పేద విద్యార్థులకి నోటు పుస్తకాలు, పెన్నులు మరియు రెండు జతల బట్టలు అందించే కార్యక్రమం.

**Date: 15th July (మంగళవారం ), 2014** **Venue: JNTU Alumni Auditorium, Kakinada**

**Chief Guest (ముఖ్య అతిథి):** Sri. Naamana Rambabu, Zilla Parishad Chairman, East Godavari

**Guest of Honour (విశిష్ట అతిథి):** Dr. P. Uday Kumar Das, Director – Academics and Planning, JNTUK

**Other Guests (జిల్లా అధికారులు)**

- Shri K. Srinivasulu Reddy, జిల్లా విద్యా శాఖాధికారి
- Shri V. Chakradhara Rao, ప్రాజెక్ట్ ఆఫీసర్, రాజీవ్ విద్యా మిషన్
- Dr. Anitha, జిల్లా ప్రాజెక్ట్ coordinator, జవహర్ బాల ఆరోగ్య రక్ష

**ది: 15-07-2014 (మంగళ వారం) మధ్యాహ్నం JNTU Kakinada Alumni Auditorium లో "నార్త్ సౌత్ ఫౌండేషన్ ఇండియా" వారి ఆధ్వర్యంలో జరిగిన "వారధి" కార్యక్రమమం లో కాకినాడ నగరంలోని 13** పాఠశాలల నుంచి 120 మంది తల్లి, తండ్రి లేని విద్యార్థులకి ఒక్కొక్కరికి రెండు జతల బట్టలు, 20 నోట్ పుస్తకాలు, పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గ "శ్రీ నామన రాంబాబు", చైర్ పర్సన్, జిల్లా ప్రజా పరిషత్ వారు హాజరైనారు. వారం క్రితం విధులలో చేరిన తరువాత మొదటగా తను ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాల ఆనందంగా ఉందని, స్వచ్ఛంద సంస్థలు చేయుచున్న ఇటువంటి మంచి కార్యక్రమాలకు జిల్లా పరిషత్ తరపున ఆయన సహకారం ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్ కి పూర్తిగా సహకరిస్తున్న **ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా ఫౌండేషన్)** వారిని ప్రత్యేకంగా అభినందించారు.

**JNTU నుంచి డా. ఉదయ భాస్కర్ గారు** (డైరెక్టర్), DEO శ్రీ. శ్రీనువాసులు రెడ్డి గారు, RVM ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ చక్రధర రావు గారు, కాకినాడ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు శ్రీ. C.సూర్యనారాయణ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామకృష్ణ సేవా సమితి వారు ఈ వారధి ప్రాజెక్ట్ కోసం 5 గురు విద్యార్థులను దత్తత తీసుకొనుచూ, Rs. 20,000 (ఇరవై వేల రూపాయలు) విరాళం ఇచ్చారు.

**నార్త్ సౌత్ ఫౌండేషన్ ఇండియా సభ్యులు** శ్రీ. పడాల సూర్యప్రసాద్ మాట్లాడుతూ, 'సమాజంలో అందరికి సమాన అవకాశాలు ఉండేటట్లు చూడటం అందరి బాధ్యత' అని, ఈ ప్రాజెక్ట్ కు అన్ని విధాల సహాయ సహకారాలు

అందిస్తున్న **ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా ఫౌండేషన్)** వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అల్లాగే కాకినాడ లో సహకారం అందిస్తున్న డాక్టర్లకు, ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలిపారు.

ఈ సమావేశంలో శ్రీ చుండ్రు జానకి రామ్ ప్రసాద్ గారు, శ్రీ పద్మ రాజు గారు, అల్లూరి సురేంద్రరాజు గారు, పరివర్తన సంస్థ కార్యదర్శి శ్రీ వక్కలంక రామకృష్ణ గారు, క్రియ సంస్థ , SMS మరియు పడాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

==========================================================================

**ప్రాజెక్ట్ వారధి అంటే - ఏమిటి?**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ తల్లి గాని, తండ్రి గాని, ఇద్దరూ కాని లేని నిరుపేద విద్యార్థులకు ఒక బాసటగా నిలిచి, పదవ తరగతి పూర్తి అయ్యేవరకు వాళ్లకి కావలసిన పుస్తకాలు, పెన్నులు, గ్రైడ్లు అల్లాగే ఇంట్లో వేసుకోవటానికి కావలసిన బట్టలు (డ్రెస్ వేర్) వగైరా సమకూర్చి, అంతకంటే ముఖ్యంగా, వాళ్లకి అవసరమైన **basic communication skills & computer literacy** కూడా నేర్పించి, పదవ తరగతి పూర్తి అయ్యేలోపు బయటి పిల్లలతో పోటీ పడే స్థాయికి చేరుకునే ఆత్మస్థైర్యాన్ని వాళ్ళలో నింపాలన్నదే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం.

**ప్రాజెక్ట్ వారధి ఎందుకు?**

అసలు ఎందుకు ఈ ప్రాజెక్ట్ మొదలుపెట్టవలసి వచ్చింది - అంటే ....

ఏలేశ్వరం అనే ఒక మండలం లో 6 ప్రభుత్వ హై స్కూల్స్ లో ఉన్న పిల్లలను గమనిస్తే, వాళ్ళలో చాలా మంది పదవ తరగతి లోపులోనే డ్రాప్ అయిపోవడం, ఆడపిల్లలకి అయితే పెళ్ళిళ్ళు చేసి పంపించేయడము ..... వాళ్ళలో చాలా మంది ఊళ్ళో, పొరుగూళ్ళలో, మెడికల్ షాప్స్ లోనూ, కిరాణా కొట్టుల్లోను లోనూ పనికి కుదిరిపోవడం ---- ఇలాంటివి మా దృష్టికి వచ్చాయి.

అసలిలా ఎందుకు జరుగుతుంది అని ఆరా తీస్తే, మాకు తెలిసివచ్చిన విషయ ఏమిటంటే, వీళ్ళలో **99 శాతం మంది అనాధలు...** అంటే ఇంట్లో తల్లి, తండ్రి లేక వాళ్ళ తాతయ్య దగ్గరో, అమ్మమ్మ దగ్గరో, నాన్నమ్మ సంరక్షణలో ఉండే వాళ్ళు. వాళ్ళు బడికి ఎందుకు వెళ్ళుతున్నారో వాళ్ళకే తెలియదు. చదువు మీద ఒక అవగాహన గాని, ఒక లక్ష్యం గాని ఏమీ ఉండవు. పిల్లాడు బడికి వెళతాడు..... అమ్మమ్మ కూలి పనికి పోతుంది. రోజు ఎలా గడుస్తుంది అనే

బెంగ తప్ప, బడికి క్రమం తప్పకుండా వెళ్ళాలి, బాగా చదువుకోవాలి, ఆరోగ్యాన్ని,కాపాడుకోవాలి అనే ధ్యాస ఎవరికీ ఉండదు. అందువల్ల ఆ కుటుంబం పేదరికం నుంచి బయట పడే అవకాసమే లేదు.

**** ఎందుకు మేము వీళ్ళ కోసం ఇంత తపిస్తున్నమంటే ఇటువంటి పిల్లలు ఉన్నారని అసలు ఎవరికీ తెలియదు (nobody knows about them). ఎందుకంటే వీళ్ళు ఏ అనాథ ఆశ్రమంలోనూ ఉండరు. వీళ్ళకి ఎటువంటి ప్రభుత్వ పథకాల గురించి గాని, వాళ్ళ హక్కుల గురించి గాని అవగాహన ఉండదు. ***A totally isolated group of underprivileged children.....***

*క్లుప్తంగా చెప్పాలంటే, పదవ తరగతి పూర్తి అయ్యేలోపు వీళ్ళకు ఒక షెల్టర్ తప్పితే, మిగతా ఆలనా, పాలనా చూసుకుంటూ, విద్యా పరంగా, ఆరోగ్య పరంగా మనందరికీ ఉన్న అవకాశాలు వాళ్లకి కల్పిస్తూ, వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడగలిగే స్థాయికి వారిని చేర్చడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.*

## ప్రాజెక్ట్ వారధి ప్రభావం

మేము ప్రాజెక్ట్ మొదలు పెట్టి 1 సంవత్సరం అయ్యింది. ఈ సంవత్సరంలో, మేము గమనించిన విషయాలు ఏమిటంటే:

1. మా పిల్లలందరికీ క్లాసు లో attendance % improve అయ్యింది
2. పరీక్షల్లో మార్కులు పెరిగాయి
3. క్లాసు రూమ్ లో వాళ్ళ participation level లో గణనీయమైన మార్పు వచ్చింది.
4. వాళ్ళ మొహాల్లో ఇంతకు ముందు లేని ఒక ధైర్యం, భవిష్యత్తు మీద నమ్మకం కనబడుతున్నాయి.

## ప్రాజెక్ట్ వారధి - ప్రస్తుత పరిస్థితి

ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ వారధి లో **3 clusters /మండలాలు నుంచి ఉన్న 25 స్కూల్స్ నుంచి 260 మంది పిల్లలు** ఉన్నారు. వీళ్ళంతా వాళ్ళ పదవ తరగతి పూర్తి అయ్యేవరకూ మా సంరక్షణలోనే ఉంటారు.

## ఈ ప్రాజెక్ట్ కి మాకు సహకరిస్తున్న వారు:

# NORTH SOUTH FOUNDATION (NSF)

## Press Note – Project Vaaradhi

## పత్రికా ప్రకటన - ప్రాజెక్ట్ వారధి

1. TANA Foundation (ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారు) - > మా పిల్లలకు కావాల్సిన బట్టలు, మెడిసిన్లు కొనటానికి మరియు ఈ ప్రాజెక్ట్ ఒక పద్ధతిలో నడపటానికి కావాల్సిన ఆర్ధిక సహాయాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 260 మంది పిల్లలకి కూడా తానా వాళ్ళు కంప్లీట్ సపోర్ట్ ఇస్తున్నారు.

2. వసుధా ఫౌండేషన్ వాళ్ళు మా పిల్లలందరికీ కావాల్సిన పెన్నులు, నోటు పుస్తకాలు ఇస్తున్నారు.

3. కాకినాడ లోని సంకురాత్రి ఫౌండేషన్ శ్రీ చంద్రశేఖర్ గారు మా పిల్లలందరికీ పూర్తి ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు

4. కాకినాడ లోని తల్లి పిల్ల హాస్పిటల్ డా. చక్రపాణి గారు, గాయత్రి చిల్డ్రన్ క్లినిక్ డా. శ్రీధర్ గారు, ధనుష్ E.N.T క్లినిక్ డా. రవి కుమార్ రాజు గారు - వీళ్ళంతా కూడా మాకు ఎల్ల వేళల అందుబాటులో ఉండి, మా పిల్లలకు ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే సహాయం అందిస్తునారు.

<u>మా విజ్ఞప్తి</u>

స్పందించే దాతలకు, మహానుభావులకు మా హృదయపూర్వక అభ్యర్ధన ఏమిటంటే, మేము చేస్తున్న ఈ చిరు ప్రయత్నంలో భాగస్వామ్యులు కండి. ఈ చిన్నారులకు చేదోడుగా ఉండటానికి మీకు చేతనైన సాయం చెయ్యండి. అది డబ్బు సాయం కావచ్చు, మాట సాయం కావచ్చు, మరేదైనా కావచ్చు. ఈ మట్టిలో మాణిక్యాలు వాళ్ళ తల రాతలు వాళ్ళే మార్చుకోవడానికి అవసరమైన చేయూతనివ్వండి. ఈ దేశ భవిష్యత్తును కాపాడండి.

ఇది మనం చేస్తున్న దానమో, ధర్మమో కాదు.....బాధ్యత.. సామాజిక బాధ్యత...

**చివరగా ఒక్క విషయం** - ఇలాంటి పిల్లలకు లేని వనరులు మనకు ఉండటం వలన, వాళ్లకు రాని అవకాశాలు మనకి రావడం వాళ్ళ మాత్రమే మనలో చాలా మంది ఈ మాత్రం ఎదిగి, నేడు ఈ స్థాయిలో ఉన్నాం, అంటే మన ఎదుగుదలలో వాళ్ళ పాత్ర కూడా ఉంది. అది మనకి తెలుసు.

**అది గుర్తుంచుకుందాం.... ఆలోచిద్దాం...... స్పందిద్దాం......... మన పరిధిలో ఉన్న కొన్ని జీవితాలనైనా వెలిగిద్దాం.**

**ఒక విద్యార్థికి ఒక సంవత్సరానికి సుమారుగా అయ్యే ఖర్చు 4 వేల రూపాయలు (Rs. 4000/-). అంటే ఒక విద్యార్థిని 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు (5 సం||లు) దత్తత తీసుకోవడానికి 20 వేల రూపాయలు (Rs. 20,000/-) అవుతుంది. మీ అవకాశాన్ని బట్టి, ఎంతమందిని వీలైతే అంతమందిని దత్తత తీసుకొని, వాళ్ళ జీవితాల్లో వెలుగులు నింపండి.**